ఆదర్శ పాఠశాలలో పెరిగిన అడ్మిషన్లు

మంచాల, జూన్ 14: తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు ఇప్పటి వరకే 600పైగా న్యూ అడ్మిషన్లు వచ్చాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరిధర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆరుట్ల పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయడమే కాకుండా వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు బోధన చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సుప్రియ, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎండీ జానీ పాషా, రాజు, జంగయ్య. దేవరాజ్. మల్లేశ్, పారిజాత, సంతోష, పార్వతి, జ్యోతి పాల్గొన్నారు.

యువతకు అంబేద్కర్ స్ఫూర్తి

అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నేతలు

కేశంపేట, జూన్ 14 : మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో నిర్మిస్తున్న అంబేద్కర్ యువజన సంఘ భవన స్లాబ్ నిర్మాణ పనులకు శనివారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ స్ఫూర్తితో యువత దేశంకోసం పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను కల్పించిన ఘనత అంబేద్కర్ దక్కిందన్నారు. భవన పనులను నాణ్యతతో నిర్మించి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మల్లయ్య, యాదయ్య, శ్రీశైలం, ముత్యాలు, జంగయ్య, మల్లేశ్, అశోక్, ఆంజనేయులు, జానయ్య, సురేశ్, రజనీకాంత్, రామకృష్ణ, భూషణ్, వంశీ, కృష్ణయ్య పాల్గొన్నారు.

మాలల చైతన్యయాత్ర కరపత్రం విడుదల

కేశంపేట, జూన్ 14 : మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల చైతన్య యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆ సంఘం మండల అధ్యక్షుడు మహిపాల్ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను మాలలు కోల్పోతున్నారని, మాలలంతా ఏకమై తమ హక్కుల సాధనకోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మండలంలో జరుగబోయే చైతన్య యాత్రకు సంబంధించి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో గాలయ్య, రామచందర్, లక్ష్మయ్య, నర్సింహ, భిక్షపతి, జంగయ్య, అనిల్, రామకృష్ణ, శివ, రవి పాల్గొన్నారు.

ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించండి

మంచాల, జూన్ 14 : అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలంటూ శనివారం మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన మత్స్య కార్మిక, ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధులనుంచి రూ.10 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేశ్, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు యాదగిరి, చంద్రయ్య, సురేశ్, భాష, కిరణ్‌ప్రసాద్, లక్ష్మయ్య, యాదయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేద్దాం

కొందుర్గు, జూన్ 14: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేద్దామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌మాదిగ పిలుపునిచ్చారు. చిన్నఎల్కిచర్ల గ్రామంలో మాదిగల చైతన్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఆనంద్ మాదిగ, నరసింహమాదిగ, లింగం మాదిగ, ప్రవీణ్‌మాదిగ, యాదయ్యమాదిగ, బాలరాజు మాదిగ, రమేశ్‌మాదిగ, వెంకటేశ్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

గుజరాత్ అహ్మదాబాద్‌లో విమానం కూలి మృతి చెందిన వారికి సంతాపంగా పెద్దఅంబర్‌పేటలో బీజేపీ, పలు సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న నాయకులు.

- పెద్దఅంబర్‌పేట, జూన్ 14

అంతర పంటలతో అధిక ఆదాయం

పప్పుధాన్యాలు సాగు చేస్తే మేలు
ప్రధాన పంటకు ఆశించే చీడపీడలను అరికట్టవచ్చు
సాగుపై వ్యవసాయ అధికారుల సూచనలు

యాచారం, జూన్14 : సాధారణంగా రైతులు ఒక కాలంలో ఒకే పంటను సాగు చేస్తుంటారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల బెడద వల్ల పంట నష్టపోతే రైతు ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది. సరైన ప్రణాళికతో, అవగాహనతో రెండు లేదా మూడు పంట లను ఒకేసారి సాగు చేయవచ్చు. ఒకటి ప్రధానపంట, రెండవదీ అంతర పంట, అంతర పంటలుగా పప్పు దినుసులను సాగు చేయడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనమని యాచారం మండల వ్యవసాయ అధికారి రవినాథ్ పేర్కొన్నారు. దీనిపై రైతులకు తగిన సలహాలు, సూచనలు ఆయన అందజేశారు.

అంతర పంటలతో ప్రయోజనాలు..

ఒక పంట నష్టపోతే రెండవ పంట నుంచి రాబడి సంపాదించి, నష్టాన్ని భర్తీ చేయవచ్చని, రైతు పొలం నుంచి ఒకేసారి ఎక్కువ దిగుబడిని పొందవచ్చన్నారు. పోషక పదార్థాల వినియోగ సామర్థ్యం పెంచవచ్చని సూచించారు. కలుపు మొక్కలు రాకుండా నివారించవచ్చన్నారు. సహజ వనరులైన నేల, నీరు, సూర్యరశ్మిని పంటల మధ్యనున్న ప్రదేశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. నేల కోతను అరికట్టవచ్చని, పంటల నాణ్యతను పెంచి, పుష్పజాతి మొక్కలు, పప్పు ధాన్యాలు, గడ్డి జాతి ధాన్యపు మొక్కలతో భూసారాన్ని పెంచవచ్చన్నారు. సరైన పద్ధతిలో పంటల్ని ఎంచుకొని అంతర పంటలు పండించడం ద్వారా ప్రధాన పంటపై ఆశించే చీడపీడలను అరికట్టవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

భూసారాన్ని పెంచుతాయి..

పప్పుధాన్యాల పంటలు రాల్చిన ఆకులు కుళ్లి సేంద్రియ ఎరువుగా మారి భూసారం పెరుగుతుందన్నారు. వాతావరణంలోని నత్రజనిని రైజోబియం వేరు బుడిపెల ద్వారా స్థిరీకరించి భూసారాన్ని పెంచుతాయి. అంతేకాక అన్ని పప్పుధాన్యాల ఉత్పత్తికి దోహదపడి లభ్యత పెరిగి కొరతను తగ్గిస్తాయి.

ఒక పంట మరో పంట దిగుబడిని పెంచేలా..

నేల నుంచి పోషక పదార్థాలు, నీరు గ్రహించే లోతులో వ్యత్యాసం ఉండే వేర్ల నిర్మాణం కలిగిన పంటలను ఎన్నుకోవాలి. ఒక పంట మరో పంట దిగుబడిని పెంపొందించే విధంగా ఉండాలి. పోషక పదార్థాలు, నీరు, వెలుతురు విషయంలో పంటల మధ్య పోటీ ఉండకూడదు. వేర్వేరు కాల పరిమితుల్లో ఉన్న పంటలను, కలపడం వల్ల పోషక పదార్థాల ఆవశ్యకతలో తేడాలవల్ల, కీలక దశల్లో పోటీ ఉండకుండా ఆరోగ్యంగా పెంచవచ్చు. బహువార్షిక పంటలైన ఉద్యాన పంటలు తొలుత నాలుగైదేళ్ల వరకు చెట్ల మధ్య ఖాళీ ప్రదేశంలో పంటలు పండించవచ్చు. పంటల పెరుగుదలకు సంబంధించి పొడవు. పొట్టి వ్యత్యాసాలను బట్టి రెండు కంటే ఎక్కువ పంటలను వివిధ దశల్లో పండించవచ్చు. ఒక పంటపై పురుగులను తినే సహజ శత్రువులను పెంపొందించడానికి కూడా అంతర పంటలను పెంచవచ్చు. ప్రధాన పంటలను ఆశించే పురుగులను అంతర పంటపై ఆకర్షించి చీడపీడల బారి నుంచి ప్రధాన పంటను రక్షించవచ్చన్నారు.

అంతర పంటలతో అధిక దిగుబడి

అంతర పంటల సాగుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పత్తి, ఆముదం, జొన్న పంటల సాగులో కంది, ఉలువలు, పెసళ్లు సాగు చేయవచ్చు. దీంతో అధిక దిగుబడితో పాటు మంచి లాభాలు పొందవచ్చు. చీడపీడల నుంచి పంటలను రక్షించవచ్చు. అంతర్ పంటలతో నేల స్వభావం పెంపొందుతుంది. రైతులు అంతర పంటలపై మక్కువ చూపించాలి. వ్యవసాయ అధికారుల సలహాలు తప్పనిసరిగా పాటించాలి.

- రవినాథ్, మండల వ్యవసాయ అధికారి

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కడ్తాల్, జూన్ 14: మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన సలేంద్ర శశికళ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు రూ.1,50,000 ఎల్‌వోసీని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. అదే విధంగా ఆమనగల్లు మండల పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు మంజూరైన రూ.33వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఆయన వెంట నాయకులు వెంకట్‌రెడ్డి, ఓంకారం, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, యాదయ్య, రఘుపతియాదవ్, రవి ఉన్నారు.

బాధితురాలి కుటుంబ సభ్యుడికి ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

బాధితుడిని అన్ని విధాలుగా ఆదుకుంటాం

కేశంపేట, జూన్ 14 : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్యగౌడ్‌కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును శనివారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. కృష్ణయ్యగౌడ్‌కు మెరుగైన వైద్యం అందించి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.22,500 చెక్కును బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్‌గౌడ్, టి.విష్ణువర్ధన్‌రెడ్డి, శేఖర్‌పంతులు, సుధీర్, సాయిగౌడ్, మాధవులు, సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

కొందుర్గు, జూన్ 14: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శాఖ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పూర్తిస్థాయిలో అమలు పరచడంలో విఫలమైంతుందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొందరికే అమలవుతుందని, రూ.500కే గ్యాస్ అమలు కావడంలేదన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సెంటు భూమిలేని కుటుంబాల్లో మహిళలకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని చెప్పి విస్మరించిందన్నారు. సమావేశంలో లింగం, వెంకటేష్, రాజు, జంగయ్య, చంద్రయ్య, రమేష్, బుచ్చయ్య, మల్లమ్మ, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

కొత్తూరు, జూన్ 14: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ గ్రామ శాఖ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో కొత్తూరు మండల కార్యదర్శి సంజీవకుమార్, సహాయ కార్యదర్శి జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఎల్లయ్య, అజ్మత్ అలీ, దేవమ్మ, రోజా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

మొక్కలు నాటి.. స్ఫూర్తినిచాటి

పెద్దఅంబర్‌పేట, జూన్ 14: మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ స్ట్రీట్ కంపెనీ సహకారంతో శనివారం 300కుపైగా మొక్కలు నాటారు. పాఠశాల గోడల మీద, తరగతి గదుల్లోని గోడలపై విద్యార్థులను ఆకట్టుకునేలా కళారూపాలు (పెయింటింగ్) వేయించారు. విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించేలా ప్రపంచ చిత్రపటాలు, సైన్స్, దేశభక్తి చాటిన నాయకులు, శాస్త్రవేత్తలకు సంబంధించిన చిత్రపటాలు వేశారు. కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్ చరణ్‌ప్రసాద్, అరుణ్‌సాగర్, ప్రదీప్, అబ్దుల్లాపూర్‌మెట్ ఎంఈవో జగదీశ్వర్, ప్రిన్సిపాల్ సురేఖ పాల్గొన్నారు.

అక్రమంగా చేపల వేట.. పోలీసులకు ఫిర్యాదు

షాద్‌నగర్, జూన్ 14: చెరువులో అక్రమంగా చేపల వేట కొనసాగిస్తున్న విషయమై బాధితుడు శనివారం షాద్ నగర్ పోలీసులను ఆశ్రయించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాయికల్ పెద్ద చెరువును వేలం పాటలో రూ.4లక్షలకు నాలుగేళ్ల కాలపరిమితితో దక్కించుకున్నట్లు తెలిపారు. అయితే కొందరు చెరువులో అక్రమంగా చేపల వేట కొనసాగిస్తున్నారని, ఈ విషయమై ప్రశ్నిస్తే దాడి చేశారన్నారు. శంకర్ నాయక్ ప్రోద్బలంతో అతని అనుచరులు అక్రమంగా చేపల వేటకు పాల్పడుతున్నారన్నారు ఈ విషయమై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు వివరించారు.

వివాహిత అదృశ్యం

కేశంపేట, జూన్ 14 : వివాహిత అదృశ్యమైన ఘటన కేశంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. శనివారం సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. కేశంపేట మండల పరిధిలోని వేముల్‌నర్వ గ్రామానికి చెందిన డోల సుజాత(40) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుందన్నారు. ఈ నెల 2న రాత్రి తన పెద్ద కుమారుడు అభిలాష్‌తో గొడవ తలెత్తడంతో ఈ నెల 3న ఇంట్లో ఎవరులేని సమయంలో ఇద్దరు కుమార్తెలు గౌతమి(5) ప్రవళి(2)ని తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయిందన్నారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా సుజాత ఇంట్లో లేకపోవడంతో ఆమెకు భర్త శేఖర్ ఫోన్ చేశాడని, హైదరాబాద్‌లోని తన చెల్లెలు ఇంట్లో ఉన్నానని చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిందన్నారు. ఆమె ఆచూకీ కోసం వెతికినా ఫలితంలేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారని, సుజాతకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. బాధితురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ఆమనగల్లు, జూన్ 14 : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు ప్రభుత్వ దవాఖాన ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ పీఆర్‌వో పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారందరూ ఆధార్‌కార్డు, రేషన్ కార్డు తీసుకుని కంటి వైద్య శిబిరానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

నందిగామ,జూన్14: గంజాయి అమ్ముతున్న వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. నందిగామ మండల కేంద్రంలోని అనుమానాస్పదంగా తిరుగుతున్న బీహార్ రాష్ట్రానికి చెందిన రవీందర్ పాశ్వాన్‌ను అదుపులోకి తీసుకొని అతడి వద్ద తనిఖీ చేయగా 500 గ్రాముల గంజాయి దొరికింది. దీంతో కేసు నమోదు చేసి గంజాయి అమ్ముతున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్లపై గుంతలు పూడ్చండి..

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

చేవెళ్ల టౌన్, జూన్ 14: హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై వర్షానికి గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రామస్వామి ఆరోపించారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హైదరాబాద్ బీజాపూర్– జాతీయ రహదారి వర్షానికి గుంతలు పడ్డ రోడ్డును పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజాపూర్ రహదారిపై ఏర్పడిన గుంతలు ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వెంటనే గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభలింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు మక్బూల్, ఎస్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, లలిత, పెంటయ్య, యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే కుంభకోణం

ఎంపీ రఘునందన్‌రావు

షాద్‌నగర్‌రూరల్, జూన్ 14: బీజేపీ పాలనలో దేశం ఎంతో పురోగతిని సాధించిందని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. 11సంవత్సరాల సుపరిపాలన విజయోత్సవ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాటాడుతూ భారతీయ జనతా పార్టీ వికాసిత్ భారత్ లక్ష్యంతో పని చేస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. దేశం ఆర్థికాభివృద్ధితో పాటు విద్యారంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. అనంతరం 11సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం..

కాంగ్రెస్ అంటేనే కుంభకోణమని, కాంగ్రెస్ పాలనలో దేశం ఎలాంటి అభివృద్ధిని సాధించలేదన్నారు. రాష్ట్రంలో కక్షసాధింపులు, కమిషన్లకు సమయాన్ని కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను విస్మరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ రాష్ట్రం ఎలాంటి అభివృద్ధిని సాధించలేదన్నారు. ఇప్పటికైనా కాలయాపన చేయకుండా రాష్ట్రాభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజుగోపాల్, మాజీ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, నాయకులు ప్రేమ్‌రాజు, అంజన్‌కుమార్, శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, దయానంద్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాములు, ప్రతాప్, వెంకటేష్ గుప్తా, అశోక్, అశోక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు

జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప

రాజీమార్గంతోనే కేసులు పరిష్కరించుకోవాలి

చేవెళ్లటౌన్, జూన్ 14: రాజీమార్గంలో కక్షిదారులు కేసులను పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్ ఉపయోగపడుతుందని సీనియర్ సివిల్ జడ్జి దశరథరామయ్య తెలిపారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని చేవెళ్ల కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో మొత్తం 1271కేసులు పరిష్కరించగా, రూ. 26లక్షల 62వేల 690 జరిమానా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ఏఎస్ఐ చందర్‌నాయక్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

166 కేసులు పరిష్కారం

ఆమనగల్లు, జూన్ 14: రాజీయే రాజమార్గం అని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ శనివారంతో ముగిసింది. ఇందులో మొత్తం 166 కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. ఇందులో 65 కేసుల్లో కక్షిదారులు రాజీ అవ్వడం జరిగింది. మిగితా 101 కేసులలో జరిమానా కట్టారు. కార్యక్రమంలో ఏపీపీ కార్తిక్, సీఐలు జానకీరామ్‌రెడ్డి, గంగాధర్, వేణుగోపాల్, బధ్యానాయక్, ఎస్ఐలు వెంకటేష్, శ్రీకాంత్, వరప్రసాద్, సీనియర్ న్యాయవాదులు యాదిలాల్, ఆంజనేయులు, న్యాయవాదులు మల్లేష్, మధు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి అన్నారు. జాతీయ లోక్‌అదాలత్ సూచనల మేరకు షాద్‌నగర్ కోర్టులో వారం రోజులుగా నిర్వహించిన లోక్‌అదాలత్ శనివారం ముగిసింది. ఇందులో 656 డ్రంక్ అండ్ డ్రైవ్, 259క్రిమినల్ కేసులు, 2సివిల్ తగదాలు, 2బ్యాంక్ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆంజనేయులు, జూనియర్ సివిల్ జడ్జి రవి, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

షాబాద్ తహసీల్దార్ అన్వర్

ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న తహసీల్దార్

షాబాద్, జూన్ 14: ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని తహసీల్దార్ ఎండీ అన్వర్ హెచ్చరించారు. మండలంలోని హైతాబాద్ గ్రామ శివారులో ఉన్న సర్వేనంబర్ 8లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో శనివారం సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమంగా వ్యాపార అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాంటి అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. 111జీ వోల కూడా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన్నట్లు, ఈ విషయమై ఎంపీడీవో, ఎంపీవోలకు సమాచారం ఇవ్వడం జరిగిందని, సంబంధిత వారికి నోటీసులు జారీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

ప్రజా సంక్షేమాన్ని ప్రభుత్వాలు విస్మరించాయి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య

యాచారం, జూన్14: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య విమర్శించారు. మండల పరిధిలోని తమ్మలోనిగూడ గేటు వద్ద సీపీఎం మండల స్థాయి శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయనీ ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. వానాకాలం వచ్చినా నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ ఏడాదిన్నర గడిచినా నేటికీ హామీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులందరికీ రుణమాఫీ చేయలేదని వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీకి భూములు ఇవ్వని బాధిత రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. దేశంలో నరేంద్ర మోడీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని దుయ్య